# 3

# మూడు సేనలను కాపాడిన వ్యక్తి

## (2 రాజులు 3:1-27)

ఇంతకు ముందు మన పాఠ్యాంశము "గొప్ప కార్యములు చేసిన వ్యక్తి." దాంట్లోని రెండు అద్భుతాలను ఏదో సామాన్యమైన "చిన్న" అద్భుతాలుగా విశ్లేషించవచ్చు, - చెడ్డ నీటిని మంచి నీటిగా మార్చడం, హేళనచేసిన గుంపును శపించడం - కాని ఈ పాఠంలో మనకు స్పష్టం అయ్యే విషయం ఏమిటంటే అవి "పెద్ద" అద్భుతాలైన "చిన్న" అద్భుతాలైనా దేవునికి ఒకటేనని. ఎవరేమనుకున్నా సరే ఈ పాఠంలో ఎలీషా చేసింది మాత్రం "గొప్ప" అద్భుతమని ఒప్పుకోక తప్పదు: దేవుడు తన ప్రవక్తను ముగ్గురు రాజులను వారి వారి సేనలను - అంతేగాక ఇశ్రాయేలు రాజైన యెహోరామును, రక్షించడానికి వాడుకున్నాడు.

అహాబు రాజ్యమేలుతున్న దినాల్లో ఎలీషా ఏలీయా వద్ద పనినేర్చుకోవడం ప్రారంభించాడు. అదే అహాబు కుమారుడైన అహజ్యా సంగ్రహ పరిపాలనదాకా కొనసాగింది. తర్వాత అహాబు యొక్క మరొక కుమారుడు యెహోరాము యొక్క పరిపాలన ప్రారంభంలో ఎలీషా తన స్వకీయ సేవను ఆరంభించాడు. అలా అతని పరిచర్య, యెహూ, యెహోయాహాజు, యోవాషు రాజుల పరిపాలన వరకు కొనసాగింది. ముందే చెప్పిన రీతిగా రాజు జరిగిన ఈ సంఘటనలు అన్ని రాజైన యెహోరాము పరిపాలన దినాల్లో జరిగాయి.

ఎలీషా జీవితంలో జరిగిన సంఘటనలు బహుశ కాలక్రమానుసారంగా నమోదు చేయబడినవి కాదు అని మనం గ్రహించాలి. ఉదాహరణకు 2 రాజులు 5 అధ్యాయంలో గేహజీకి కుష్ఠరోగం రావడం (27 వచనం), కాని 8వ అధ్యాయంలో గేహజీ రాజ సన్నిధిలో ఉండడం చూస్తాం (4 వచనం) అందుచేత ఒకవేళ అతను అప్పటికి కుష్ఠువాడైయున్నట్ట యితే అలావుండడానికి వీల్లేదు గదా! మరొక ఉదాహరణ యోవాషుయొక్క మరణాన్ని గురించి ప్రకటన చేయబడింది (13:13). యిది జరిగిన తర్వాత రాజైన యోవాషు ఎలీషాను దర్శించడం అనే సంఘటన జరిగింది (14-19 వచనాలు). కాబట్టి ప్రస్తుతం జరుగుతున్న కథ ఎలీషా జీవితంతో ఎక్కడ ముడిపడివున్నదో నిశ్చయించుకోలేకపోతున్నాం. 2 దినవృత్తాంతములు 21:12-15 ప్రకారం, యెహోషాపాతు మరణానంతరం, అతని కుమారునికి ఏలీయా వద్దనుండి ఒక ఉత్తరం వచ్చింది - మరియు 2 రాజులు 3 (7 వచనంలో) యెహోషాపాతు చరిత్ర మనకు కనిపిస్తుంది. దీన్ని బట్టి చూస్తే 2 రాజులు 3 అధ్యాయంలో జరిగిన దండయాత్ర జరిగిన సమయంలో ఏలీయా బ్రతికేవున్నాడా అన్న విషయాన్ని సూచిస్తుంది - మరియు ఎలీషా తన ప్రతినిధులైన సైన్యంతో సిద్ధంగా ఉన్నాడు.

వివరణాత్మకమైన క్రమబద్ధమైన విషయాలు ఎంతైనా చాలా ముఖ్యం. బైబిలు రీత్యా నమోదైన వివరాలు బహుశ అన్నీ క్రమబద్ధంగా లేకపోవచ్చు, అయినప్పటికి అర్థరహితంగా మాత్రం లేవు. ఈ కథను అ స్థానంలో గమనించినట్టయితే ఎలీషా తన దినములలో పెద్ద పెద్ద అధికారులతో సన్నిహితంగా పనిచేసినట్టు విశదమవుతుంది, అంతేగాక దేవుడతన్నెంతో గనంగా వాడుకున్నాడో కూడ అర్థమవుతుంది.

## భరించలేని పరిస్థితి (3:1–10)

2 రాజులు 1వ అధ్యాయంలో, "అహజ్యా మరణించెను" అని (17ఎ వచనం) లిఖించబడియున్నది. తన తండ్రియైన అహాబు మరణించిన తర్వాత ఇశ్రాయేలు ఉత్తర రాజ్యానికి అహజ్యా రాజయ్యాడు, కాని అతడు మాత్రం రెండే రెండు సంవత్సరాలు ఏలినాడు, క్రీ.పూ. 853–52 (1 రాజులు 22:40, 51 చూడు). అహజ్యా మరణించిన తర్వాత అతనికి కుమారులు లేనందున అహాబుయొక్క మరొక కుమారుడు (అహజ్యా తరువాతివాడు) యెహోరాము అతనికి మారుగా రాజైనాడు (2 రాజులు 1:17బి). ఇది యూదా రాజైన యెహోషాపాతు కుమారుడైన యెహోరాము పరిపాలనలో రెండవ సంవత్సరములో జరిగింది (17సి వచనం).

ఒక క్షణం ఆగండి! *యెహోరాము* యొక్క రెండవ సంవత్సరంలో *యెహోరాము* తన పరిపాలన మొదలుబెట్టినాడా? రాజ్యాలు చీలిపోయిన సమయంలో ఎలీషా సేవలో నిమగ్నమైయున్నాడన్న సంగతి బాగా గుర్తుంచుకోండి. ఇశ్రాయేలు ఉత్తర రాజ్యంలో రాజులున్నారు (యిలాంటి సమయంలోనే ఎలీషా జీవించాడు, పరిచర్య చేశాడు) మరియు దక్షిణ భాగమైన యూదా రాజ్యంలో రాజులున్నారు. ఇశ్రాయేలులో యెహోరాము అనేవాడొకడున్నాడు, యూదాలో కూడ తన తండ్రితో సహ పరిపాలన చేసే యెహోరాము అనేవాడు ఉన్నాడు (2 రాజులు 1:17 మరియు 3:1 పోల్చి చూడు). వాస్తవానికి యిది చాలా తికమకగానే ఉంది. అందుకే మనం (దక్షిణ విభాగంలో) యూదా రాజును "యెహోరాము" అనియు (ఉత్తర ప్రాంతపు) ఇశ్రాయేలు రాజును "యోరాము" అని పిలువగల్గితే మనకు ఎలాంటి అవశబ్దంరాదని, తికమకపడే పనివుండదని నా నమ్మకం.

2 రాజులు 3వ అధ్యాయములో 1:17లోని యోరాము (అనగా ఇశ్రాయేలు రాజుతో) చరిత్ర ప్రారంభమవుతుంది:

> అహాబు కుమారుడైన యెహోరాము (యోరాము) యూదా రాజైన యెహోషాపాతు ఏలుబడిలో పదునెనిమిదవ సంవత్సరమందు షోమ్రోనులో ఇశ్రాయేలువారికి రాజై పండ్రెండు సంవత్సరములు ఏలెను (క్రీ.పూ. 852–841). ఇతడు తన తలిదండ్రులు చేసిన ప్రకారము చేయక, తన తండ్రి నిలిపిన బయలుదేవతా స్తంభమును తీసివేసెను గాని యెహోవా దృష్టికి చెడుతనము చేయుట మానకుండెను (1, 2 వచనాలు).

అన్య దేవతలకోసం తాను కట్టించిన దేవాలయంలో అహాబు బయలుకు ఒక ప్రతిమను నిలిపినాడు (1 రాజులు 16:32 చూడు). యోరాము దానిని "ప్రక్కకు నెట్టివేశాడు" గాని పూర్తిగా దాని తుత్తునియలు చేయలేదు. (కాని యెహూ దాన్ని సర్వనాశనం చేయవలసి వచ్చింది; 2 రాజులు 10:27 చూడు.) 2 రాజుల గ్రంథకర్త యిలా అంటున్నాడు, యోరాము (యెహోరాము), "ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడవక చేయుచునే వచ్చెను" (3:3). ఇంకో రీతిగా చెప్పాలంటే, యరొబాము బేతేలునందు దానునందు నిలిపిన బంగారు దూడల ప్రతిమలకు సాష్టాంగపడవలసిందని యోరాము తన ప్రజలను ప్రోత్సహించాడు (1 రాజులు 12:26–33; 13:33). అతడు అలాచేయడం రాజకీయ దురహంకారమేనని చెప్పాలి.

**ఒక సమస్య**

మనం మన కథకు తెర ఎత్తడానికి; యిదంతా సిద్ధపరచిన నేపద్యం అని చెప్పవచ్చు. “మోయాబు రాజైన మేషా అనేకమైన మందలుగల వాడై లక్ష గొఱ్ఱెపిల్లలను బొచ్చుగల లక్ష గొఱ్ఱెపొట్టేళ్లను ఇశ్రాయేలు రాజునకు పన్నుగా ఇచ్చుచుండువాడు” (2 రాజులు 3:4).[1] ఇశ్రాయేలుకు దక్షిణ శ్రేణిలో ఉన్న మోయాబు (పటాన్ని చూడు) రాజైన దావీదు చేత ఓడించ బడింది, ప్రతియేట అతనికి కప్పము చెల్లించుటకు (1 దినవృత్తాంతముల 18:1, 2). “అహాబు మరణించిన తర్వాత మోయాబు రాజు ఇశ్రాయేలు రాజు మీద తిరుగుబాటు చేశాడు” (2 రాజులు 3:5; 1:1 చూడు). అహాబు మరణించిన తర్వాత సంభవించిన అలజడి సమయంలో మేషా మంచి అవకాశం చూచుకొని (అంటే అహజ్యా యొక్క స్వల్పకాలిక పరిపాలనా సమయంలో) కప్పము కట్టడం మానివేశాడు.

ఆ తర్వాత యెహోరాము పరిపాలనకు వచ్చిన వెంటనే తన రాజ్యంలో రాబడికి సంబంధించిన వనరులను తిరిగి సమకూర్చుకోడానికి సంకల్పించుకున్నాడు. మొట్టమొదటిగా ఇశ్రాయేలులో సైన్యాన్ని నియామకం చేసుకున్నాడు (3:6) తర్వాత యూదారాజైన యెహోషాపాతుకు వర్తమానం పంపించాడు (7ఎ వచనం). మోయాబు దక్షిణ ప్రాంతాన్ని దండెత్తాలని యోరాము కోరుకున్నాడు (8 వచనం) - బహుశ మోయాబు యొక్క ఉత్తర సరిహద్దులు దక్షిన సరిహద్దులకంటె ఎంతో పగడ్బందీగా భద్రపర్చబడుచున్నాయి, అందుచేత అతను అక్కడకు చేరుకోవాలంటే యూదా గుండ వెళ్ళవలసిందే. అతడు యెహోషాపాతుతో ఒక మనవి చేశాడు: “మోయాబు రాజు నా మీద తిరుగుబాటు చేసియున్నాడు; నీవు వచ్చి నాతోకూడ మోయాబీయులతో యుద్ధము చేసెదవా?” (7బి వచనం).

యోరాము తండ్రియైన అహాబు, ఆరాము (సిరియా)తో యుద్ధం చేయడానికి యెహోషాపాతును గతంలో సైన్యంలో నియమించుకున్నారు (1 రాజులు 22:1-40). అహాబుతో అహజ్యాతో వియ్యమందినందుకు లేక సంధిచేసుకున్నందుకు అతన్ని నిలదీశారు (2 దినవృత్తాంతములు 19:1, 2; 20:35-37). కాని అతడు అన్ని విషయాలు చాలా నిదానంగా నేర్చుకొనెడివాడు. కాని యెహోరాముతో వెళ్ళడానికి నిశ్చయించాడు (2 రాజులు 3:7సి; 1 రాజులు 22:4తో పోల్చి చూడు). బహుశ ఒక కారణమేమంటే మోయాబు తన రాజ్యాన్ని యింతకుముందే దండెత్తినాడు (2 దినవృత్తాంతములు 20:1-30) అందుకే ఆ విషయంలో అతనికి కోపం యింకా చల్లారలేదు.[2]

**ఒక ప్రణాళిక**

అతని యొక్క యుద్ధవ్యూహం ఏమిటి అంటూ యెహోషాపాతు యోరామును అడిగినాడు: “మనము ఏ మార్గమున పోవుదమని యెహోషాపాతు అడుగగా” (2 రాజులు 3:8ఎ) అందుకు యోరాము, “ఎదోము అరణ్యమార్గమన పోవుదుమని చెప్పెను” (8బి వచనం). వారి ప్రణాళిక ఏమంటే యూదాకు దక్షిణ దిక్కు గుండా మృతసముద్రానికి తూర్పువైపుగా మోయాబుకు దక్షిణంగావున్న ఎదోములోనికి ప్రవేశించడం (పటాన్ని చూడు). ఎదోము యూదా రాజ్యంలో పన్నుచెల్లిస్తూ లోబడియుండే సామంత రాజ్యము కాబట్టి ఆ దేశంలో వారికి ఎలాంటి వ్యతిరేకతలు ఎదురురావు. యింకా సిదోమునుండి యింకా కొందరు సైనికులను నియామకం చేసుకోవచ్చు కూడ. అప్పుడు ఎదోమునుండి మోయాబు యొక్క

దక్షిణ ప్రాంతంపై దండెత్తవచ్చు. ఇది చాలా చాతుర్యంగానేవుంది. ఒక విచారకరమైన విషయమేమంటే, ఎవరు కూడ ప్రభువు నొద్దకు వెళ్ళి ఆయన ఆ విషయమేమనుకుంటున్నాడో అడిగేవారు లేరు.

మొదట్లో, అంతా ప్రణాళికా ప్రకారం జరుగుతుంది. యోరాము, యెహోషాపాతులు వారి సేనలతో ఎదోముకు చేరుకున్నారు. అప్పటికే ఏదోము రాజు[3] అతని బలగాలు వారి వారి స్థావరాల్లో సంసిద్ధులై నిలిచి ఉన్నారు (9వ వచనం). అప్పుడు వారు ఎదోము అరణ్యంలోకి దక్షిణ మోయాబు సరిహద్దులగుండా చొచ్చుకొని పోయారు.

**ఒక అవస్థ**

మోయాబునకు దాపులోయున్న "ఎదోము అరణ్యాన్ని" (21-24 వచనాలు చూడు), వారు చేరుకోడానికి ఏడు రోజులు ప్రయాణం చేయవలసి వచ్చింది (9బి వచనం) మరియు వాళ్ళకు త్రాగడానికి కూడ నీరు దొరకకుండా ఆగిపోయింది. ఆ ప్రాంతంలో ఒక నది నిత్యం పారుతూ ఉండేదని భూగర్భ పరిశోధకులంటారు. ఆ నది ధారలు ఎలాగైనా తన సైన్యం యొక్క దప్పిక తీరుస్తూ సేద దీర్చునని యోరాముకు పూర్తి నమ్మకం ఉంది. కాని అది ఎండి పోయింది.[4] అటు సైన్యానికి గాని యిటు వారిననుసరించిన జంతు జలానికి గాని త్రాగడానికి ఒక్క చుక్క నీరుకూడా లేదు (9 వచనం). సామాన్యంగా మానవులనబడినవారు మూడు నిమిషాలు గాలి లేనట్టయితే బ్రతకలేరు, మూడు రోజులు నీరులేకపోతే మరణిస్తారు. మూడు వారాలు తిండి లేనట్టయితే తట్టుకోగలరు తర్వాత శరీరం చలించాల్సిందే.[5] యస్. డబ్ల్యూ. కృమాచర్ అనే వ్యాఖ్యాత ఈ పరిస్థితిని సంక్షిప్తంగా యిలా చెప్పినాడు: "యుద్ధ వీరులు సైతం రొచ్చుకొంటూ ఎగవూపిరి విడ్చుచూ నేలకూలుతున్నారు; అశ్వాలు ఎక్కడలేని దప్పికతో తడారిన గొంతులతో ఎగసెగలు గ్రక్కుతూ అలసిసొలసి ఒక్క అడుగైనా ముందుకెయ్యలేక పోతున్నాయి. మోయరాని బరువులతో గార్ధభాలు బెంబేలెత్తుతు నేలకు వాలిపోతున్నాయి."[6] కాబట్టి ఒక రక్తపు బొట్టునేలకు ఓడ్వకముందే ప్రత్యర్ధులు కూలుచున్నారు.

విశ్వాసములేనివారికంటె లేక విశ్వాస బలహీనులకంటె యోరాము యొక్క ప్రత్యుత్తరము విశిష్టమైనది. అతడు దేవుని నిందించాడు. యింకా అతనంటున్నాడు, "కటకటా ముగ్గురు రాజులమైన మనలను మోయాబీయులచేతికి అప్పగింపవలెనని యెహోవా మనలను పిలిచెననెను" (10 వచనం). అతని ఊహలెలా ఉన్నాయో చూడండి:

- మొదట్లో ప్రభువు యితని సాహసాన్ని అంగీకరించాడు.
- యింకా యితరులు కుట్రపన్ని ఈ యుద్ధరంగంలో కాలు పెట్టడం వెనుక ప్రభువు యొక్క బాధ్యతవున్నది.
- కేవలం వారిని నాశనం చేయాలనే ప్రభువు ఈ పని చేశాడు.

యిప్పుడు ఈ వాస్తవాలను పునర్విమర్శ చేద్దాం:

- ఈ దండ యాత్ర విషయం ప్రభువు నొద్ద ఎవరూ విచారణ చేయలేదు.
- ఈ విపత్కర ప్రణాళిక యోరాము స్వయంగా తలపెట్టిందే.
- వారిని నాశనం చేయడానికి బదులు, వారి మూఢపు అవివేకంనుండి వారిని విడిపించాడు.

**ఒక ప్రవక్త**

అదృష్టవశాత్తు, యెహోవాను గూర్చిన జ్ఞానముగలవాడు యోరాముకంటే లోతైన అనుభవంగలవాడైన ప్రవక్త ఒకడు అక్కడ హాజరుగా ఉన్నాడు. యెహోషాపాతు, తన ముత్తాతయైన దావీదు యొక్క విశ్వాసాన్ని కొంతైనా సంతరించుకున్నాడు, అతడిలా అడుగుచున్నాడు, "–అతనిద్వారా మనము యెహోవాయొద్ద విచారణచేయుటకు యెహోవా ప్రవక్తలలో ఒకడైనను ఇచ్చట లేడా అని అడిగెను" (11 వచనం; 1 రాజులు 22:7తో పోల్చి చూడు). ఒక పాత సామెత నాకు గుర్తొస్తుంది: "అసలు పోకుండ ఉండేకన్న ఆలస్యంగా వెళ్ళడం మంచిది."

అక్కడ ఉన్న అంతమంది రాజులకు కూడ అక్కడ ఒక ప్రవక్త ఉన్నాడని తెలియదు – కాని ఆ ఒక్క సేవకునికి మాత్రం తెలుసు. "అంతట ఇశ్రాయేలు రాజు సేవకులలో ఒకడు – ఏలీయా చేతులమీదుగా నీళ్లుపోయుచు వచ్చిన షాపాతు కుమారుడైన ఎలీషా ఇక్కడ ఉన్నాడని" చెప్పెను (11బి వచనం). అసలు ఈ ఎలీషాగారు ఆ సైన్యంతో కలిసి అక్కడిదాకా ఎందుకెళ్ళవలసిందో మనకర్ధంకాదు, కాని బహుశ ఈ సమస్య తలెత్తుతుందని ప్రభువుకు ముందే తెలుసు కాబట్టి తనవాడైన వ్యక్తిని రంగంలోకి దించాలని అతనందరికి కనుపించాలని ఆయన కోరుచున్నాడు.[7]

ఎలీషా పరిచర్య యూదాలో కాదు ఇశ్రాయేలులో అయినప్పటికి, యెహోషాపాతు మాత్రం ఎలీషా సర్వశక్తిమంతుడైన దేవుని ప్రవక్త అని వినడమే కాదు, తెలుసుకొని కూడ యున్నాడని అర్థమవుతుంది. అతనిలా అంటున్నాడు, "యెహోవా ఆజ్ఞ యితని ద్వారా మనకు దొరుకుననెను" (12ఎ వచనం). NCV ప్రచురణ "అతడు **ప్రభువు** యొక్క సత్యాన్ని ఉన్నదున్నట్టుగా చెప్పేవాడు" అనివుంది.

రూలు ప్రకారం, రాజులు తన రాజ్యంలోని ప్రజలను తన ముందు హాజరుపర్చడానికి దూతలను (వర్తమానికులను) పంపిస్తాడు. అప్పుడు నిస్సహాయులైన ముగ్గురు రాజులు నీరు లేక ఎండి పోయిన ఆ కీకారణ్యంతో ఆ బాధకు నిలువలేక భిన్నులై "ఎలీషా ఉన్న శిబిరమునొద్దకు వెళ్ళినారు" (12బి వచనం). ఈ దృశ్యాన్ని చూడడానికి ఎంత అచ్చెరువుగా ఉంటుందో గదా: రాజ ఠీవితో, రాజ వస్త్రాలు ధరించి, పొలందున్నుకునే ఒక దీన రైతు ముందు నిలబడడం.

యిక్కడ పరిస్థితి ఒక్కసారి గమనిద్దాం. యుద్ధంలో ఆరితేరిన వేలాదిమంది సైనికులు వారి యుద్ధాయుధాలు కవచాలు ధరించి నిలబడియుండడం గమనార్హం. ఆ సైన్యాన్ని రక్షించడానికి ఒక్క వ్యక్తిని నీవు ఎంపిక చేయాలంటే వారెవరైయుంటారు? ఈలాంటి ఎంపిక చేసినప్పుడు అందరికంటె అతి హీనమైనవాణ్ణి ఎంపిక చేసుకోవడమంటే చేతిలో ఎలాంటి ఆయుధం లేనివాణ్ణి ఏ కవచం లేనివాణ్ణి యుద్ధంలో ఎలాంటి నిపుణత లేనివాణ్ణి. ఏం పరవాలేదు అలాంటి వాణ్ణి కూడ దేవుడు వాడుకుంటాడు.

## అతికి అతకని సమాధానం (3:13–19)

**ఒక గద్దింపు**

ఒకవేళ ముగ్గురు రాజులు గనుక నాముందు నిలబడినట్టయితే నా నోటిమాటవస్తుందా.

కాని ఎలీషా అలా కాదు. వారు రాజులేగాని మరెవరేగాని, ఎలీషా భయపడడు. అతడు తన పూర్వీకులకంటె అఖండుడు.

అతడు యోరామును ఉద్దేశించి మొట్టమొదటిగా మాట్లాడినాడు: "నాతో నీకు నిమిత్తమేమి" (13ఎ వచనం). దీన్ని CJB ప్రచురణ "నానుండి నీకేమి కావాలి" అని వివరిస్తుంది. "మీ తండ్రి (అహాబు) గారి ప్రవక్తల దగ్గరకు నీవు వెళ్ళు; మీ అమ్మగారు (యెజెబెలు) యొక్క ప్రవక్తల దగ్గరకు నీవు వెళ్ళు" (13బి వచనం) అంటూ ఎలీషా అన్నాడు. యోరాము బయలు ప్రతిమలను తొలగించుచున్నట్టు ఏదేదో అట్టహాసం చేశాడు (2 వచనం). కాని బయలు ఆరాధనలను పూర్తిగా నిర్మూలం చేయడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు (10:19 చూడు). యోరాము తల్లి యెజెబెలు యింకా బ్రతికేవుంది, ఆమె బయలును ఎంతో మూఢభక్తితో ఆరాధించే స్త్రీ. ఒక విషయం గుర్తుంచుకొనండి. అదేమంటే, బయలును ఆరాధించేవారంతా అతడు సృష్టికి దేవుడని నమ్ముతారు. అతడే వర్షాన్ని కూడ కురిపించగల సమర్ధుడని నమ్ముతారు. అందువల్ల ఎలీషా యరొబాముతో, "ఒకవేళ బయలు గనుక నిజమైన దేవుడని నీవనుకుంటే, నీటికోసం *అతని* దగ్గరకెందుకెళ్ళవు? లేదా *అతని* ప్రవక్తల దగ్గరకు ఎందుకెళ్ళవు? నా దగ్గరకే వస్తావెందుకు?"

ఎలీషా యిచ్చిన సవాలు ఈనాడు లోకమంతా ప్రతిబింబించవలసిన అవసరం ఉన్నది. కోట్లాది ప్రజలు క్షణికమైన ఆనందానికోసం, తాత్కాలిక విజయం, సుఖంకోసం ఈ ప్రభువుని విడచిపెట్టి, వారివారి "దేవుళ్ళ" వైపుకు తిరుగుచున్నారు. యితరులేమనుకుంటారంటే మానవకోటి "రక్షణ" అనేది శాస్త్రము, విద్య, సాంకేతిక పరిజ్ఞానం మీద ఆధారపడి ఉన్నదనుకుంటారు. కాని ఏదైన భీభత్సం సంభవించిందంటే వారి "దేవుళ్ళంతా" బయలులాగే నిర్వీరులై పోతారు. అందుకే కొందరు మ్రొక్కుకొని "సహాయంచేయండి ప్రభువా!" అని కేకలేస్తారు. అప్పుడు ఆయన "నా దగ్గరకెందుకు వస్తారు? నీవు రాజు ఆరాధించే దేవుళ్ళ దగ్గరకు వెళ్ళువారినే సహాయం అడుగు" అన్న మాట ఎంత విచారం.

యిక్కడ ఎలీషా యొక్క కఠినమైన మాటలు యోరామును తలవంపులు చేశాయి. అప్పుడు రాజు యిలా అన్నాడు, "–ఆలాగనవద్దు, మోయాబీయులచేతికి అప్పగింపవలెనని యెహోవా, రాజులమైన మా ముగ్గురిని పిలిచెను" (13సి వచనం). యిది అతడు మొదట్లో చేసిన వాఖ్య వలె ఉంటుంది (10 వచనం), కాని యిప్పుడు అతని నోటినుండి ఏదో వాఖ్యవస్తుంది, యెహోవా దేవునినుండి తనకెలాంటి నిందరాదు ఎందుకంటే ఆ ముగ్గురు రాజులుకూడ ఉన్నారుగా అంటూ కప్పిపుచ్చుకోవచ్చు. అంటే బహుశ అతడు యిలా అంటుండవచ్చు, "నా ఒక్కనికోసం యితరులందరిని శిక్షించవద్దు." యింకా పురాతన ప్రతులు యిలా అంటున్నాయి, "భక్తి లేక చేసిన ఈ పాపాలన్నింటిని మీరు లెక్క చేయవద్దు! గుర్తుంచుకోవద్దని మనవి చేస్తున్నాను, కాని మాకోసం కృపకొరకు వేడుకోండి."[8]

ఎలీషా బాగా వ్యాకులపడ్డాడు. యిలా ప్రత్యుత్తరమిచ్చాడు, "–ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు యూదా రాజైన యెహోషాపాతును నేను గౌరవము చేయనియెడల నిన్ను చూచుటకైనను లక్ష్య పెట్టుటకైనను ఒప్పకపోదును" (14 వచనం). CJB యిలా అంటుంది "లేదా పూర్తిగా గమనించండి."

యెహోషాపాతు పరిపూర్ణుడేమి కాదు (1 రాజులు 22:43బి), *కాని* మౌలికమైన విశ్వాసాన్ని మాత్రమే కనబర్చినాడు కొనసాగించినాడు (1 రాజులు 22:43ఎ; 2 దినవృత్తాంతములు

17:3-6; 19:4-11; 20:5-21). అన్నింటికంటె ముఖ్యంగా అతడు దావీదు యొక్క సంతతివాడు. దేవుడు కూడ తన దయ కనికరాలు అతని యింటినుండి తీసివేయనని ప్రమాణం చేశాడు (2 సమూయేలు 7:15, 16). మంచి వ్యక్తి యొక్క ప్రభావం ఎప్పటికిని నిలిచియున్నది. ఈ పాఠానికి పేరు "మూడు సేనలను కాపాడిన వ్యక్తి" అని పెట్టవచ్చును. వాస్తవానికి ఈ సైన్యాలను కాపాడుటలో ఆ *ముగ్గురు* పాత్రవున్నది: ఎలీషా, యెహోషాపాతు, మరియు దావీదు.

**ఒక మనవి**

అప్పుడు ఎలీషా "నా యొద్దకు వీణె వాయించగల యొకనిని తీసికొని రమ్ము" అని రాజులతో చెప్పెను (2 రాజులు 3:15ఎ) – అంటే, "తీగలు గల ఒక వాయిద్యాన్ని వాయించగల వ్యక్తిని" అని అర్థం.[9] NIV ఒక హార్పిస్ట్ యిలాంటి వాయిద్యగాని కోసం ఎలీషా ఎందుకు అడిగి యున్నాడో తెలియదు. ఎందుకంటే సంగీతవాయిద్యాలు బైబిల్లో ప్రవచనాలకు ఆధారంగా ఉన్నాయి (1 సమూయేలు 10:5; 1 దినవృత్తాంతములు 25:3 చూడు), కొంతమంది స్థిరమైన అభిప్రాయమేమంటే పాత నిబంధనలో సంగీత వాయిద్యాలు ప్రవచనం చేయడంతో ముడిపడియున్నాయి. ఎలీషా ఈ విధంగా కోరింది ఒక్కసారి మాత్రమే.

యోరాము జీవితాంతం దేవునిపై తిరుగుబాటు చేసి యిప్పుడేదో అత్యవసరంగా ప్రభువును వేడుకోమనడంలోని అతని అవివేకతనం బట్టి ప్రవక్త భంగపడ్డాడు. ఈ రాజు యికనుండైనా నిమ్మళంగా ఉందాము అనుకొని అలా అడిగియున్నాడు. రాజైన సౌలును ఉపశమింపజేయడానికి దావీదు సంగీత వాయిద్యాన్ని వాయించాడు (1 సమూయేలు 16:16, 23), మరియు మనందరికి తెలుసు "క్రూర మృగాలను సైతం సంగీతం నెమ్మది పరచి దారికి తీసుకువస్తుందని."[10] (దీన్ని కొంత విశ్లేషించి చెప్పుకుందాం: కొన్ని రకాల సంగీతాలు నిమ్మళపరుస్తాయి, కాని ఆధునిక "సంగీతం" అనబడింది ఎంతో వ్యతిరేకమైన ప్రభావం చూపిస్తుంది యీనాడు!)

**ఒక అవసరత**

ఒక సంగీత వాయిద్యగాణ్ణి ఎలీషా పిలిచిన ఉద్దేశమేమైనా ఉండనీయండి గాని, అది మంచికే అయింది. "వాద్యకుడొకడు వచ్చి వాయించుచుండగా యెహోవా హస్తము అతనిమీదికి వచ్చెను" (2 రాజులు 3:15బి). ఎలీషా మీదకు ప్రభువు ఆత్మ దిగివచ్చి అప్పుడున్న సందిగ్ధావస్థకు తగిన నివారణను అందిస్తూ ఎలీషాకు సామర్థ్యాన్ని ప్రసాదించింది. యెహోవా అందించే "నివారణ అంతగా సబబైనదిగా" కనిపించకపోయినప్పటికి మేలే చేస్తుంది కదూ!

> యెహోవా సెలవిచ్చినదేమనగా – ఈ లోయలో చాలా గోతులను త్రవ్వించుడి;[11] యెహోవా సెలవిచ్చునదేమనగా – గాలియే గాని వర్షమే గాని రాకపోయినను, మీరును మీ మందలును మీ పశువులును త్రాగుటకు ఈ లోయ నీళ్లతో నిండును (16, 17 వచనాలు).

చెప్పబడిన పై వాక్య భాగంలో "పశులమందులు" ప్రజలు తినడానికై ఉపయోగింపబడతాయి, యితర జంతువులు బరువులు మోయడానికి ఉపయోగపడతాయి. ప్రతివారు కడుపార భుజించాలని, తృప్తిగా నీరు త్రాగి దాహాన్ని తీర్చుకోవలన్నదే దేవుని అభీష్టం; అందుకు

ఆయన అంతా సమృద్ధిగా యిస్తాడు.

"ఇది యెహోవా దృష్టికి అల్పమే" అన్నాడు ఎలీషా (18ఎ వచనం). NIVలో "యిది దేవునికి ఎంతో సాధ్యమైన విషయం" అని ఉంది. ఆయన దృష్టికి "అల్పమైన," "తేలికైన" విషయం కదూ? మరలా ఒక్కసారి ఈ దృశ్యాన్ని మీ మనసులో ఊహించుకొనండి: నెర్రెలు చాచిన భూమి, భగభగమండుతున్న సూర్యుడు, ఎండిపోయిన మొక్కలు, సుడులుతిరుగుతున్న దుమ్ముధూళి, నిరుత్సాహపడిన సైన్యం – ఎన్ని మైళ్ళు నడిచివెళ్ళినా చుక్క నీరు దొరకడంలేదు. అయినప్పటికి ఎలీషా "అది అల్పమైన విషయం" అంటున్నాడు. అంటే, లోయలను జలమయం చేయడం అంత "స్వల్పమైన" విషయం అన్నమాట. అవును, "**ప్రభువు** దృష్టిలో" – అది నిజమే. "**దేవుని** దృష్టిలో" "పెద్ద" అద్భుతం "చిన్న" అద్భుతం అంయిందేమి లేదు. ఆయన దృష్టిలో అంతా సమానమే.

ఈ రోజుల్లో మేము అద్భుతాలు చేస్తున్నాము అని చెప్పుకునేవారు ఈ అభిప్రాయాన్ని బాగా గ్రాహ్యం చేసుకోవాలి. వాళ్ళేమంటారంటే మేము ఎంతో "సులభమైన" అద్భుతాలు చేయడంతో ప్రారంభిస్తాం అని (అంటే భాషలు మాట్లాడ్డం లాంటిది). తర్వాత కొంచెం కష్టతరమైన అద్భుతాలు చేయడానికి సమర్థులవుతారు (అంటే శరీరంలో తెగిపోయిన భాగాలను తిరిగి పునరుద్ధరింపజేయడం, చచ్చిన వాళ్ళను లేపడం లాంటిది). ఒకవేళ ప్రజలు బాషల్లో మాట్లాడగల్గితే (అంటే వారు చదవని నేర్చుకోని భాష) వాళ్ళు చచ్చినవాళ్ళను సైతం లేపడానికి సమర్థులవుతారు. ఈ రెండుకూడా ప్రభువుకు "బహు సులభ"మైనవి. వారు గొప్ప గొప్ప అద్భుతాలు చేయడంతో వారు విఫలులవుతున్నారంటే కేవలం వారు అతి సామాన్యమైన విషయాలే చేయలేకపోతున్నారనడానికి ఋజువు.

ఎలీషా యింకో మాట కూడ అన్నాడు, "మోయాబీయులను మీ చేతికి ఆయన అప్పగిస్తాడు" (18బి వచనం) అంటున్నాడు. ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో ఎలా బ్రతకాలి అని సైన్యం ఆలోచిస్తున్నదే గాని విజయం కోసం ఎదురుచూడడం లేదు. కాని ప్రభువైతే రెండు యిస్తానని వాగ్దానం చేస్తున్నాడు. వీరి జీవితాలను కాపాడువాడు అన్న అద్భుతం కూడ మోయాబీయులకు పెద్ద చావు దెబ్బ వారి పతనానికి కారణం. కాబట్టి యిక్కడ ఒక్క అద్భుతమే రెండు ఉద్దేశాలను నెరవేర్చగల్గుతుంటే, యిక రెండు అద్భుతాలెందుకు.

ఎప్పుడేతే మోయాబీయులు వారిచేతులకు అప్పగించబడినారో ఇశ్రాయేలీయులు చేస్తున్నదేమంటి, "మీరు ప్రాకారముగల ప్రతి పట్టణమును రమ్యమైన ప్రతి పట్టణమును కొల్లబెట్టి, మంచి చెట్లనెల్ల నరికి, నీళ్ల బావులన్నిటిని పూడ్చి, సమస్తమైన మంచి భూములను రాళ్లతో నెరపివేయుదురు" (19 వచనం). ఒక "మంచి చెట్టు" బహుశ మంచి ఫలాలను యివ్వడానికి సరిపోతుంది. ఆ భూభాగాన్ని రాళ్లతో ధ్వసం చేయాలంటే అతి భయంకరమైన బండరాళ్లకు నిలయమై యుంది. ఏ పొలాన్నయినా దున్ని సాగుచేయాలంటే ముందుగా రాళ్లన్నిటిని త్రవ్వి తీసి ఏరి ఆ పొలం గుట్టలచుట్టూ పేర్చడం చేస్తారు. ఆ రాళ్లను గనుక తిరిగి పొలంలో పడవేస్తే యిక ఆ పొలం దేనికి పనికిరాకుండ పోతుంది. ఈ విధానాన్ని ఏమంటారు, "భూమిని తగలపెట్టడం" అనే పద్ధతి అంటారు: "శత్రువు తిరిగి వాడుకోకుండ ఉండేట్లు సమస్తం సర్వనాశనం చేయుడి" మోయాబీయులు శిక్షార్హులు అంటూ దేవుడు నిశ్చయించాడని విశదమవుతుంది[12] (యెషయా 15 మరియు 16తో పోల్చు).

## అసమానమైన విజయము (3:20-25ఎ)

### పరిహారం

ఆ రాజులు వారివారి సైనికులచేత కందకములు తవ్వించారు. యెహోషాపాతుకు ఎలీషా మీద పూర్తి నమ్మకమున్నది కాబట్టి అలా చేశాడు. యోరాము పట్టరాని భయంవల్ల అలా చేశాడు. దీనివెనుక వారి వారి ఉద్దేశాలు ఏంటో, "ఉదయ నైవేద్యము అర్పించు సమయమందు నీళ్లు ఎదోము మార్గమున రాగా దేశము నీళ్లతో నిండెను" (20 వచనం). బహుశ ఎదోము పర్వత ప్రాంతాన పెద్ద వడగండ్ల వర్షం కురిసియుండవచ్చు. యిక ఆ నీరు అల్లంత దూరాన ఉత్తర దిశగా కట్టలు త్రెంచుకుని ప్రవహిస్తూ ఈ సైనికులు మకాం వేస్తున్న విశాలమైన లోయగుండా పారడం ప్రాముఖ్యమైంది. భూగోళ శాస్త్రపండితులు అభిప్రాయమేమంటే, ఆ లోయ మృత సముద్రములో తట్టుకువున్నది. అందుచేత ఆ కందకాలు ఎంతైనా అవసరమే: ఎందుకంటే నీరు పారి యింకి పోయేలోపల నీటిని నింపుకోవలసియున్నది కాబట్టి, జె. టి. హెడ్లీ ఈ దృశ్యాన్ని ఎంతో రమణీయంగా వర్ణిస్తున్నాడు:

> దినమంతా గడిచిపోయింది. ఆ సంధ్యావేళ దినమంతా ప్రచండంగా వెలిగిపోయిన సూర్యుడు రక్తవర్ణచాయలో మేఘాలనుండి మరలి కొండల మటుకు కనుమరుగవుతున్నాడు. ఆ సూర్యుని తీక్షణ కిరణాలు కాంతిపుంజాలను నీరు లేక ఎండిన ఎడారిపై పడుతున్నాయి. అప్పుడప్పుడే మినుకుమినుకుమంటూ ఆ నిశబ్ద నీలి ఆకాశంలోకి అడుగిడుతున్నాయి. అలా అలా సైన్యాలు నిలిచిన మకాం వైపుకు అల్లుకుంటున్నాయి. వాటి చల్లని వెలుగును యుద్ధ ధ్వజాలు జెండాలు గాలిలేక గాలిరాక రెవరెవలాడలేక తల దించుకున్న, మరో ప్రక్క త్రాగడానికి ఒక బొట్టు నీరు లేక దప్పికతో ఎడారిన శాంతులతో బాధకు తట్టుకోలేక బావురుమంటూ నేలకొరిగిన సిపాయిలను వారి గుడారాలను తొంగిచూస్తున్నాయి. వారి చుట్టూ నిశబ్ద వాతావరణం రాజ్యమేలుతుంటే యింతలో అదుగో అల్లంత దూరాన కొండల పై కుంభవృష్టిగా వడగండ్ల వర్షాన్ని కురిపిస్తున్నాయి మేఘాలు. యిక వాగులు వంకలు, గలగలా పారుతూ ఆ ప్రాంతాలంటిని జలమయం చేస్తూ ఎండిన నేల దాహార్తిని పూర్తిగా తీరుస్తూ, వాగులై చెరువులై చివరకు నదులై లోయలను తరింపచేస్తున్నాయి. ఒక్కసారి బూర శబ్దం మ్రోగగానే వారి కునుకునుండి తేరుకుంటున్నారు. వాళ్ళ కళ్ళు తెరచారో లేదో వారి కనుచూపు మేరకు స్వచ్ఛమైన జలాన్ని చూడగల్గుతున్నారు, పట్టరాని ఆనందంలో ఆశ్చర్యంతో ఎలుగెత్తి ఆర్భాటంతో వారు వేసే కేకల శబ్దం ఆ ప్రాతఃకాల వాతావరణాన్ని ప్రతిధ్వనింపజేసింది. ఒక్క దూకున దొమ్ముగా ఆ విస్తారమైన జలంలో దూకి కడుపార నీళ్లు త్రాగి వారి దప్పి తీర్చుకున్నారు.[13]

తర్వాత జరిగిన విషయాలు, "ఉదయ నైవేద్యము అర్పించు సమయమందు" (20 వచనం) పై చెప్పబడిన విషయం దీన్ని సృష్టిచేస్తుందంటే యెరూషలేం దేవాలయంలో సూర్యుడు ఉదయించే సమయంలో ఆ దినమంతటి కొరకైన బయలు అర్పణలు ప్రారంభమయ్యేవని వాస్తవానికి "సూర్యుడుదయించునప్పుడు" అని ఒక మాటతో చెప్పాల్చిన దానిని అంత వివరంగా చెప్పించబడిందంటే సహజంగా ఆ దినాల్లో జరిగే దాన్ని వివరించడానికేనని గ్రహించాలి. రచయితలు రెండు విషయాలు వివరించడానికి ఎంత భయపడుతున్నాడంటే ఒక ప్రక్క యెరూషలేంలో యాజకులు కొనసాగిస్తున్న యాజకవిధర్మాలు, ఎదోము అరణ్యంలో మహోన్నతుడైన ప్రభువు చేస్తున్న మహా అద్భుతంతో ముడిపడివున్నదని స్పష్టంచేయడానికే

సుమా! యిక్కడ దాగియున్న ఒక సత్యాన్ని నేను గుర్తించగల్గుచున్నాను, నేను చేసే ప్రార్థన విజ్ఞాపణలు నా దేశంలో ఎక్కడో అది వందలు, వేలకొలది మైళ్ళదూరంలో కానివ్వండి అని అక్కడ జరిగే పరిస్థితులపై జరుగుతున్న కార్యకలాపాల పై తప్పక ప్రభావం కలిగివుంటాయని!

**ప్రతిఫలం**

వాగ్దానంలోని మొదటి భాగం నెరవేరింది: సైన్యానికి త్రాగడానికి నీరు లభించింది. యిక ఆ వాగ్దానంలో రెండవ భాగం సంగతేంటి, మోయాబువారి హస్తాలు వశం చేయబడాలి కదా? ఇశ్రాయేలు సైన్యం మోయాబు వైపుగా కవాతు చేస్తూ ముందుకు సాగుచుండగా, "తమతో యుద్ధము చేయుటకు రాజులు వచ్చి యున్నారని మోయాబీయులు విని, అల్పులనేమి ఘనులనేమి ఆయుధములు ధరించుకొనగల వారినందరిని సమకూర్చుకొని దేశపు సరిహద్దునందు నిలిచిరి" (21 వచనం). వారి పై దండెత్తడానికి వస్తున్న విస్తారమైన సైన్య సమూహాన్ని చూచి మోయాబీయులు భయకంపితులై యుంటారనడంలో ఏ సందేహంలేదు.

ఉదయంకల్లా ఆ కందకాలన్ని పూర్తిగా నీటితో నిండిపోయాయి, మోయాబు సైన్యాలు "ఉదయాన్నే లేచి" వారిపైకి దండెత్తివచ్చిన శత్రు సైన్యాలు ఆ లోయలో మకాం చేయడం చూచారు. వాళ్ళు నీళ్ల చూచారు, కాని చూచిన ఆ దృశ్యాన్ని తప్పుగా విశ్లేషించారు, "సూర్యుడు నీళ్ల మీద ప్రకాశింపగా, అవతలి నీళ్లు మోయాబీయులకు రక్తమువలె కనబడెను" (22 వచనం). బహుశ వాళ్ళు నీళ్లు బురదమయమై ఉండడం చూచి ఉంటారు. లేదా ఆ లోయ చుట్టూ ఉన్న రాళ్ళు శిలల యొక్క ప్రతిబింబాలు అయుండవచ్చు, లేదా అక్కడ చేరిన నీటిమీద ఉదయిస్తున్న సూర్యుని కిరణాలు పడి అద్దంలా రంగురంగులుగా ప్రతిబింబించుచుండవచ్చు.

వారు చూచేది నీరు అని నమ్మడానికి ఎలాంటి ఆస్కారం లేదు. నది ఎండిపోయింది అని వారికి బాగా తెలుసు. అంతకు ముందు రాత్రి ఎలాంటి వాన పడిన సూచనలు లేవు (17 వచనం). దీన్నంతటి కంటె అది రక్తం అని నమ్మడానికికైతే ఒక కారణముంది. వారు చేసిన ఒడంబడిక అంత సులువైనది కాదు. వారు ఎదుర్కొంటున్న ఒడంబడిక అనుకున్నంత సులువైంది కాదు. ఎంచేతనంటే శత్రుభావంతో ఒకటినొకటి ఎదురాడుచున్న రెండు దేశాల మధ్య చేయబడిన ఒడంబడిక కాబట్టి. ఆ విధంగానే ముగింపు చేశారు, "రాజులు ఒకరినొకరు హతము చేసుకొని నిజముగా హతులైరి" (23ఎ వచనం). యూదా మీద మోయాబు అంతకుముందే దండెత్తడంవల్ల ఎంత పతనాన్ని బీభత్సాన్ని అనుభవించిందో ప్రత్యక్ష వాస్తవంగా కనబడుతుంది (2 దినవృత్తాంతములు 20:23). దాన్ని నిజం చేస్తుంది.

మోయాబీయులకు పట్టరాని ఆనందం. వారు ఒకరినొకరు చూచుకుంటూ "మోయాబీయులారా! దోపుడుసొమ్ము పట్టుకొందము రండి!" (23బి వచనం) అని కేకలు వేశారు. వారు వారి ఆయుధాలను కవచాలను అవతల పారేసి ఇశ్రాయేలీయుల శిబిరాల వైపు చిందరవందరగా పరుగులెత్తుతుండడం నేను చూస్తున్నట్టుగా ఉంది, వాళ్ళ కత్తులు కఠారులు, కవచాలు, దులిపివేసుకొని పరుగెత్తుతున్నారంటే వాళ్ళకి యుద్ధం మీద ఆసక్తి కంటే యుద్ధానంతరం దోపుడుసొమ్ము దోచుకోడానికే వారికి యిష్టంగా ఉన్నట్టు గ్రహించుచున్నాము. వారి మీదికొచ్చే అపాయాన్ని వారు లెక్క చేయడం లేదు గాని ధనరాసులు కావాలని కోరుకుంటున్నారు. హోరాహోరి పోరాటం పట్టలేదు గాని పాళెంను

దోచుకోవాలనుకుంటున్నారు.

ఈ లోపల, ఇశ్రాయేలీయులవారి దాహార్తిని తీర్చుకున్న తరువాత చాటున దాక్కొని (బహుశ ఎలీషా ఆ దేశాల ప్రకారం) దాడిచేయడానికి మాటకాసియుంచారా, యిక శత్రువులు నిర్భయంగా ఆ పాళెంలోకి రాగానే ఒక్క సారి మోయాబీయుల మీదపడి వారిని హతముచేసిరి (24ఎ వచనం). అంతలో ఆ భూభాగమంతా నెత్తుటేరులై పారింది, "మోయాబీయులు వారియెదుట నిలువలేక పారిపోయిరి; ఇశ్రాయేలీయులు వారి దేశములో చొరబడి మోయాబీయులను హతము చేసిరి" (24బి). ఇశ్రాయేలువారు వారి సేనలను మోయాబులోనికి చొప్పించి "దాని సర్వనాశనం" చేయాలి అని వారికివ్వబడిన ఆదేశాలమేరకు దాన్ని నాశనం చేశారు. పూర్తిగా ధ్వంసం చేశారు (25ఎ వచనం).

## అకస్మాత్తుగా సంభవించిన కథా శేషము (3:25బి-37)

ఆ కథకు ఆ విజయ పరంపరలతో తెరదించివేయడం సబబుగా అనిపించవచ్చు, అయినప్పటికి వారిని వరించే చిట్టచివరి విజయం వారిచేయి జారిపోయింది.

ఇశ్రాయేలు సైన్యం అదే విధంగా కదంత్రొక్కుచూ కీర్హరెశెతు అనే పట్టణం వరకు వచ్చారు (25బి). అది CJB ప్రచురణ ప్రకారం "ఆ కీర్హరెశెతు రాతి గోడదగ్గరవరకు ఏది మిగలకుండ" అని ఉంది. ఈ కీర్హరెశెతు కెరాక్ అనే పేరున పిలువబడుతుంది. అది మృత సముద్రానికి పదకొండు మైళ్ళు తూర్పు దిశగావున్నది (పటాన్ని చూడు). కీర్హరెశెతు "మోయాబు యొక్క బలమైన దుర్గాలలో అదొకటి"[14] (యెషయా 15:1; 16:7, 11; యిర్మీయా 48:36 చూడు). చరిత్రాకారుడు జి. రాలిన్‌సన్ ఈ క్రింది వివరణయిస్తున్నాడు:

> ఈ పరిస్థితి ఒక శక్తి పుంజముగా గుర్తించదగును. ఈ బలమైన దుర్గాన్ని ఎత్తైన కొండవాలుల మీద నిర్మించడం జరిగింది. దాని చుట్టు భయంకరమైన లోయ ప్రాంతము, ఆ యిరుకు లోయలు కూడు పర్వతాల సమూహాలతో చుట్టివేయబడినవి. ఆ చుట్టూరా ఈ దుర్గునికంటె ఎత్తుగా పర్వత శిఖిరాలు బంధించినట్టున్నాయి. కాబట్టి పురాతన కాలపు మోయాబు భూభాగంలో ఎంతో కట్టుదిట్టమైన కట్టడం అని చెప్పాలి.[15]

ఇశ్రాయేలువారి వడిసెలలు (2 రాజులు 3:25సి) ఇంత గొప్ప కట్టడంమీద ఏం ప్రభావం చూపగలవు.

### నిరాశ

మోయాబు రాజైన మేషా తిరిగి కీర్హరెశెతులోని తన కోటకు తిరిగి వెళ్ళినాడు. అనవసర సాహసం చేయబోయాడు: "మోయాబు రాజు యుద్ధము బహు కఠినముగా జరుగుట చూచి కత్తిదూయు ఏడువందల మందిని ఏర్పచుకొని ఎదోము రాజునొద్దకు తీసికొని పోవుటకు యత్నించెను" (26ఎ వచనం). బహుశ ఎదోము సేనలు అంత బలహీనులని అతడు తలంచియుంటాడు. ఎదోము కూడ మోయాబువలెనె కప్పం చెల్లించే దేశమే కాబట్టి ఎదోము రాజును తనకోసం యుద్ధం చేయడానికి నియమించుకోవచ్చునని భావించాడు.

అది కుదరకపోయేసరికి (26బి వచనం), మేషా ఒక విస్మయం కలిగించే పని చేశాడు (విస్మయం, అంటే కేవలం దేవుని బిడ్డలకే): "అప్పుడతడు తనకు మారుగా ఏలవలసిన తన

జ్యేష్ఠకుమారుని తీసికొని, పట్టణపు ప్రాకారము మీద దహనబలిగా అర్పింపగా" (27 వచనం) – మోయాబీయుల దేవుడైన కెమోషుకు బల్యార్పణల నర్పించాడు (సంఖ్యాకాండము 21:29; 1 రాజులు 11:7, 33; 2 రాజులు 23:13; యిర్మీయా 48:7, 13, 46). అన్యజనుల నమ్మకమేమంటే ఎవరైనా యుద్ధంలో ఓడిపోయారు అంటే వాళ్ళ దేవుళ్ళు వారిపై ఎంతో కోపంతో ఉన్నారన్న మాట. ఆ దేవుళ్ళ కోపం చల్లార్చాలంటే వారికి నరబలివ్వాలి. మేషా ఓటమి ఎంతవరకు దారితీసిందంటే ఒకవేళ కెమోషు తనమీద కోపాగ్నితో ఉన్నాడమో అనుకొని తన తదంతరం రాజ్యానికి రావలసిన తన జ్యేష్ఠకుమారుని బలి యివ్వవలసివచ్చింది. దేవుని ధర్మశాస్త్రం దాన్ని ఖండిస్తుంది (లేవీయకాండము 18:21; 20:3; యిర్మీయా 7:31), దేవుని యెరుగని ప్రజల హృదయాలు అంధకారమయమైయున్నాయి.

**విపత్తు**

యిక ఆ విషాదాంత దృశ్యంనుండి మరో ఆసక్తివంతమైన ఘట్టానికి వద్దాం. 2 రాజులు 3:27బి ప్రకారం చూస్తే, "ఇశ్రాయేలువారి మీదికి కోపము బహుగా వచ్చెను గనుక వారు అతనిని విడిచి తమ దేశమునకు మరలిపోయిరి." యిక్కడ "ఆగ్రహం" అనే హెబ్రీ పదమును "కోపం"నే (CJB) "కోపాగ్ని" (NIV) అని తర్జుమా చేయవచ్చు. ఈ వచనం యొక్క అర్థం గురించి వ్యాఖ్యానకర్తలు భిన్నాభిప్రాయాలు కలిగివున్నారు. ఈ కోపం/కోపాగ్ని/పగ అన్న ఈ మాటలన్ని మోయాబీయులకు వర్తిస్తాయి, ఎందుచేతనంటే, వారు మేషా చర్యవలన బలపరచబడి, ఇశ్రాయేలీయులను పారద్రోలియున్నారు కాబట్టి.

"కోపాగ్ని" అనే మాట ఇశ్రాయేలీయులకు చెందివుంటుందన్న అభిప్రాయం కూడ కలదు ఎందుకంటే, వాళ్ళు కూడ అనేక దెబ్బలకోర్చియున్నారు. ఎంతో వేదన భారంతో వెళ్ళిపోయారు. హెరాల్డ్ స్టింగర్ అనే ప్రముఖుడు ఏమని సలహాయిస్తున్నాడంటే, "ఇంతవరకు జరిగిందంత ఇశ్రాయేలుకు ఒక వివరణాత్మకమైన పాఠంగా ఉంది, ఇశ్రాయేలు తన విగ్రహారాధన అనే పాపంనుండి ఎలా మరలవలెనో అన్న విషయం నొక్కి చెబుతుంది. యిక్కడ రచయిత ఒక ప్రశ్నవేస్తున్నట్టుంది, ఇశ్రాయేలు గనుక జరిగిన ఈ సంఘటన వల్ల చలించియున్నట్టయితే మరి తన స్వంత విగ్రహారాధన ఎందుకు విడిచిపెట్టలేదు?"[16]

ఎలా అయితేనేం, సి. యఫ్. కెయిల్ మరియు యఫ్. డేవిజ్ యిలా అంటారు "ఆ పద సము దాయము ఎలా వాడబడిందో అలాగే అన్ని విధాల జరిగింది." మానవుడు పాపం చేయుటవలన స్వయంగా తన మీదకు తెచ్చుకున్నాడు. హెబ్రీ పద మూలం ప్రకారం "అది దైవ సంబంధమైన కోపాగ్ని అనియు, మానవుడు పాపం చేయడంవలన ఆ శిక్షను స్వయంగా తనమీదకు తెచ్చుకున్నాడు" అని అర్థం. యిది ఈ విధంగా ఉండగా కొందరు ఎలా అభిప్రాయపడుతున్నారంటే మోయాబు రాజు యింత అపవిత్రమైన కార్యాన్ని చేయడానికి అతన్ని ఇశ్రాయేలీయులతో "వత్తిడి" చేసారని దేవుడు వారి యెడల ఎంతో కోపంతో ఉన్నాడు. ఏదియెలాగున్నా, యిలా అర్థం చేసుకోవడం అంత సబబుగా లేదు. ఎందుకంటే, దేవుడు చెప్పినట్టే ఇశ్రాయేలీయులు చేసారు కాబట్టి (19 మరియు 25 వచనాలు పోల్చి చూడు). యింకొక సలహా యిక్కడ యివ్వబడతుంది. యెహోషాపాతు విగ్రహారాధికులైన ఉత్తర ఇశ్రాయేలుతో ఒప్పందం కుదుర్చుకున్నందున ప్రభువు అయిష్టపడినాడు – యిది వాస్తవమైనటువంటి సత్యము కావచ్చు.

యిక్కడ మరొక అర్థవంతమైన సలహాన్నివ్వనీయండి: యోరాము ఇశ్రాయేలు రాజుగా తిరుగుబాటు తనముతో ఉన్నాడు కాబట్టి దేవుని యొక్క ఉగ్రత అతని మీదకు దిగివచ్చి ఉంటుంది. దేవుడు యెహోషాపాతుని బట్టి సైన్యములోని వారి జీవితాలను ముట్టలేదు. ప్రభువు మోయాబువారిపై దేవుని న్యాయాన్ని జరిగించడానికి సైనికులను సామర్థ్యపర్చుడు, యిక్కడ మరొక విషయం మనసులో ఉంచుకోండి. యోరాము యొక్క దండయాత్ర మోయాబీలను కప్పం కట్టించడానికి అయి ఉంటుంది, దేవుడు అంత వరకు పరిస్థితులను జరగనివ్వడం లేదు, అందువల్ల పూర్తిగా విజయం లభించకముందే సైన్యాలను వెనుకకు మరలించాడు. మోయాబీయుల శిలా పలకము మీద మేషా విజయాన్ని కోరుకున్నాడు, మనకు తెలిసినంతవరకు మోయాబీయులు ఇశ్రాయేలుకు కప్పము మరి ఎన్నటికిని చెల్లించలేదు. యిక్కడ మనము నేర్చుకుంటున్న పాఠము ఏదైనా ఉన్నదా? బహుశ ఈ విధముగా అయుండవచ్చు: ఒక దైవజనుడు ఒక కార్యానికి విజయాన్ని చేకూర్చగలడు (14 వచనం), ఒక భక్తిహీనుడైన వ్యక్తి ఎంతో విపత్తును కలిగించగలడు.

**ముగింపు**

ఎలీషా జీవితం ద్వారా అనేక సత్యాలు తెలిసికొనవచ్చును, కానీ, ఈ క్రింద మూడు విషయాలను చెప్పాలనుకుంటున్నాను:

- దేవుడు దేశమునకు శక్తి (13 వచనం).
- దేవుని స్త్రీలు మరియు పురుషులు దేశానికి నిరీక్షణకు ఆధారము (14 వచనం).
- ప్రార్థన దేశానికి ఊపిరి వంటిది (11, 20ఎ వచనాలు).

ఈ నిగూఢమైన సత్యాలు అనేక ప్రశ్నలను వెదకటానికి అస్కారముగా ఉన్నాయి: మనము ప్రభువు మీద పూర్తిగా ఆధారపడుతున్నామా? లేదా, మనం చేసుకున్న “దేవుళ్ళపై” ఆధారపడుతున్నామా? మనము మన దేశానికి స్త్రీ పురుషులంగా ఆశీర్వాదకరంగా ఉన్నామా? లేక శాపాన్ని కొని తెస్తున్నామా? ఒక విపత్తు సంభవించినప్పుడు మనం ఎవరివైపు తిరుగుతున్నాము? మనము సర్వశక్తిమంతుడైన దేవుని చిత్తాన్ని తెలుసుకోడానికి ప్రయత్నిస్తున్నామా?

---

సూచనలు

[1]మోయాబు యొక్క ఒక పురాతన నల్లని చలువరాయి శిలాఫలకం మీద చెక్కబడిన పదాలు (అహాబు తండ్రియైన ఒమ్రి) – కాలంనుండి ఇశ్రాయేలీయులతో మేషా యొక్క పోరాటాల వివరణలు చరిత్ర ఫలకలు మనకందిస్తున్నాయి. ఆ ఫలకం మణి చివరి పదాలు 2 రాజులు 3వ అధ్యాయంలో మేషా యొక్క యుద్ధ సన్నాహాల గురించి, మేషా యొక్క విజయం గురించిన వివరణ కనిపిస్తుంది. [2]యెహోషాపాతు తన కుమారుడైన యోహోరామును అహాబు కుమార్తెయు మరియు యోరాము యొక్క సహోదరియైన అతల్యాను వివాహం చేసికొనుటకు అంగీకరించడం అనేది మరొక ప్రత్యేక విషయమైయుండవచ్చు. అంటే యోరాము, ఒకవిధంగా యెహోషాపాతు “కుటుంబానికి” సంబంధించినవాడు (2 రాజులు 8:24-27; 2 దినవృత్తాంతములు 18:1). [3]ఎదోము కప్పము చెల్లించే సామంత రాజ్యం కనుక దానికి ప్రత్యేకంగా ఒక రాజు అంటూ లేడు. యెహోషాపాతు ఒక సహాయక అధికారిని (గవర్నర్) దానిపై నియమించాడు. ఈ సహాయక అధికారికి ఏదో ఒక గుర్తింపుకోసం “రాజు” అన్న

గౌరవ నామాన్ని తగిలించారు అంతే (1 రాజులు 22:47 చూడు). [4]C. F. Keil and F. Delitzsch, "1 and 2 Kings," *Commentary on the Old Testament*, vol. 3, *1 and 2 Kings, 1 and 2 Chronicles, Ezra, Nehemiah, Esther* (Peabody, Mass.: Hendriksen Publishers, 1989), 303. [5]This information was mentioned in a television program on CBS, 9 October 2003. [6]F. W. Krummacher, *Elisha, a Prophet for Our Times* (Grand Rapids, Mich.: Kregel Publications, 1993), 32. Krummacher had "camels" instead of "donkeys," but some authorities doubt that the Israelites used camels. [7]యింతకు ముందు చెప్పిన రీతిగా, ఏలీయా యొక్క ప్రతినిధిగా ఎలీషా వచ్చియున్నాడు అనడం సబబుగా ఉంటుంది. అలాంటప్పుడు ఎలీషాను పంపించమని ప్రభువు ఎలీయాకు సూచనలిచ్చియుంటాడు. [8]Adam Clarke, *The Holy Bible with a Commentary and Critical Notes*, vol. 2, *Joshua - Esther* (New York: Abingdon-Cokesbury Press, n.d.), 488. [9]Donald J. Wiseman, *1 and 2 Kings: An Introduction and Commentary,* Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1993), 200. [10]William Congreve (1670-1729), *The Mourning Bride* [1697], I.1; quoted in John Bartlett, Bartlett's Familiar Quotations, 16th ed., ed. Justin Kaplan (Boston: Little, Brown, and Co., 1992), 291.

[11]హెబ్రీ అర్థం ప్రకారం కొంత తేడా గమనించవచ్చు. RSV ప్రచురణలో ప్రభువు యిలా సెలవిస్తున్నాడు అని ఉన్నది, "ఎండిన వాగులను నీటితో నింపవలెను" అన్న విధానంగా ఉంది. ఎంతోమంది ఈ NASB అనువాదంతో పోల్చవచ్చు. [12]ఇశ్రాయేలీయులు అరణ్యంలో తిరుగుచున్న దినాలనుండి కూడ మోయాబీయులు వారికి బద్ధ శత్రువులుగానే ఉన్నారు (సంఖ్యాకాండము 22-25). [13]J. T. Headley, *Sacred Heroes and Martyrs*, rev. and ed. J. W. Kirton (London: Ward, Lock, & Tyler, n.d.), 191. [14]G. Rawlinson, "2 Kings," *The Pulpit Commentary,* vol. 5, *1 & 2 Kings,* ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 46. [15]Ibid. [16]Harold Stigers, "2 Kings," *The Wycliffe Bible Commentary,* ed. Charles F. Pfeiffer (Nashville: Southwestern Co., 1962), 343-44. [17]Keil and Delitzsch, 307. (Emphasis mine.)